# ప్రపంచ స్థాయి కంటి వైద్యానికి కేరాఫ్

# వాసన్ ఐ కేర్

## వాసన్ ఐ కేర్ కంటి వైద్య నిపుణులు డా.ఎస్‌వీఎన్ శివరాం

వనం నాగయ్య, కెరటం న్యూస్

180ఆసుపత్రులు, నిత్యం 30వేలకు పైగా కంటి ఆపరేషన్లు, 800మంది అంకితమైన నేత్ర వైద్య నిపుణులు, 5మిలియన్లకు పైగా విధానాలు, 30 మిలియన్లకు పైగా చికిత్స పొందిన రోగులు, 4వేలకు పైగా శిక్షణ పొందిన సిబ్బందితో వాసన్ కంటి ఆసుపత్రి 1947 నుండి కంటి వైద్య సేవల్లో తిరుగులేని జైత్ర యాత్ర కొనసాగిస్తోందని వాసన్ ఐ కేర్ కన్సల్‌టెంట్ మెడికల్ రెటీనా, గ్లకోమా, ఆర్‌ఓపీ స్పెషలిస్టు, ఫోకో సర్జన్ డా.ఎస్‌వీఎన్ శివరాం తెలిపారు. వాసన్ కంటి ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్య సేవల గురించి డా.శివరాం కెరటం న్యూస్ ప్రతినిధికి ప్రత్యేకంగా ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వసన్ ఐ కేర్ – ఎఎస్జీ హాస్పిటల్ దీపావళి ప్రత్యేక కార్యక్రమం సందర్భంగా 15 సంవత్సరాల లోపు పిల్లల కోసం పటాకుల వల్ల కలిగిన కంటి గాయాలకు ఉచిత కన్సల్టేషన్ మరియు శస్త్రచికిత్స అందిస్తోందన్నారు. దీపావళి పండుగ సమీపిస్తున్న ఈ సందర్భంలో, ప్రతి ఒక్కరికీ ఆనందం, ఆరోగ్యం మరియు శాంతితో నిండిన శుభదీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ పండుగలో వెలుగులు, పటాకుల కాంతులు మన జీవితాల్లో ఆనందాన్ని నింపుతాయి. అయితే, పటాకుల వల్ల కలిగే కంటి గాయాలు చాలా తీవ్రమైనవి కావచ్చు – ముఖ్యంగా చిన్నారులలో శాశ్వత దృష్టి నష్టం కలిగించే ప్రమాదం ఉంటుందని డా.శివరాం తెలిపారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని, వాసన్ ఐకేర్–ఎఎస్టీ హాస్పిటల్ దీపావళి సందర్భంగా ఒక ప్రత్యేక సేవా కార్యక్రమం ప్రారంభించింది. ఈ కార్యక్రమం ద్వారా అక్టోబర్ 15 నుండి 24 వరకు, 15 సంవత్సరాల లోపు పిల్లలలో పటాకుల వల్ల కలిగిన కంటి గాయాలకు ఉచిత కన్సల్టేషన్ మరియు అవసరమైన శస్త్రచికిత్సలు ఉచితంగా అందించబడతాయి. ఈ సేవలు వసన్ ఐ కేర్ యొక్క అన్ని బ్రాంచీలలో అందుబాటులో ఉంటాయి. రోగుల నుండి ఫార్మసీ, అనస్తీషియా మరియు ఆప్టికల్ సేవలకే కేవలం ఖర్చు వసూలు చేయబడుతుంది. మిగతా వైద్య సేవలు ఉచితం. ఎందుకు ఈ కార్యక్రమం ముఖ్యం అంటే.. దేశవ్యాప్తంగా 2023 సంవత్సరంలో పటాకుల వల్ల సుమారు 2,000 కంటి గాయాల కేసులు నమోదయ్యాయి. వాటిలో 60 శాతం పిల్లలే కాగా, 10 శాతం కేసుల్లో శాశ్వత దృష్టి నష్టం కలిగింది. వైద్య నిపుణుల పరిశోధన ప్రకారం, దీపావళి సమయంలో జరిగే అత్యవసర కంటి గాయాల్లో సుమారు 20 శాతం పటాకుల కారణంగానే జరుగుతున్నాయి. వీటిలో ఎక్కువగా 15 సంవత్సరాల లోపు బాలురే ఎక్కువగా ప్రభావిత మవుతున్నారు. అందువల్ల ఈ దీపావళి సందర్భంగా ప్రతి చిన్నారి కంటి ఆరోగ్యాన్ని రక్షించడం మనందరి బాధ్యతగా భావిస్తూ వాసన్ ఐ కేర్ ఈ సేవను అందిస్తోంది. దీపావళి సందర్భంగా కంటి గాయాలు నివారించడానికి సూచనలు చేశారు.



పటాకులు వెలిగించే సమయంలో రక్షణ కళ్లజోడులు (సేఫ్టీ గాగుల్స్) ధరించండి. పటాకులు వెలిగించే సమయంలో కనీసం 5–6 మీటర్ల దూరం పాటించండి. పిల్లలను పటాకులు వెలిగించనివ్వకండి. పెద్దవారి పర్యవేక్షణ తప్పనిసరి. అనధికార లేదా ఇంట్లో తయారు చేసిన పటాకులు వాడకండి. పర్యావరణానికి అనుకూలమైన సురక్షిత పటాకులు మాత్రమే ఉపయోగించండి. విటాకులు వెలిగించే సమయంలో చేతిలో పట్టుకొని కాకుండా దీర్ఘ దూపదండతో (అగరబత్తి) వెలిగించండి. బటాకులు తాకిన తరువాత చేతులు కడుక్కోకుండా కళ్లను తాకవద్దు. పిలని పటాకులను దగ్గరగా వెళ్లి చూడవద్దు లేదా మళ్లీ వెలిగించడానికి ప్రయత్నించవద్దు. ఎప్పుడూ నీరు లేదా ఇసుకతో నిండిన బకెట్ దగ్గర ఉంచుకోండి. గాయం అయితే కళ్లను రుద్దకండి, కడగకండి, ఒత్తిడి చేయకండి. కంటిలో ఏదైనా వస్తువు ఇరుక్కుపోయినా తీయకండి. వెంటనే వైద్యుడిని సంప్రదించండి. అత్యవసర సహాయానికి టోల్ ఫ్రీ హెల్ప్ లైన్: 1800 571 2222 (దీపావళి రోజున కూడా అత్యవసర కంటి సేవలు అందుబాటులో ఉంటాయి) వసన్ ఐ కేర్ – ఎఎస్టీ హాస్పిటల్ గురించి చెప్పాలంటే.. వసన్ ఐ కేర్ భారతదేశంలో అగ్రగామి కంటి ఆసుపత్రి శ్రేణి. ఆధునిక సాంకేతికతతో, అనుభవజ్ఞులైన నేత్ర వైద్యుల బృందంతో, ఉత్తమ కంటి చికిత్సలను అందిస్తోంది. మా లక్ష్యం – సమాజానికి కంటి ఆరోగ్యంపై అవగాహన కల్పించడం, నిరోధక సంరక్షణను ప్రోత్సహించడం మరియు ప్రతి పండుగను సురక్షితంగా జరుపుకోవడాన్ని ప్రేరేపించడం మన బాధ్యతగా ఉండాలన్నారు. “ఈ దీపావళి మన కళ్లలో వెలుగులు నింపే పండుగ కావాలి, గాయాలు కాదు.” ప్రతి చిన్నారి కళ్లలో వెలుగులు మెరుస్తూ ఉండేలా వసన్ ఐ కేర్ – ఎఎస్టీ హాస్పిటల్ తో కలిసి సురక్షితమైన, ఆనందభరితమైన దీపావళి జరుపుకుందాం. అని డా.ఎస్‌వీఎన్ శివరాం తెలిపారు. పండుగ సంతోషాలు ప్రతీ ఇంటిలో నిండాలని ఆయన కోరారు. ముఖ్యంగా చిన్నారుల విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలనీ, లేక పోతే కంటి సమస్యలు తప్పవన్నారు.